పేదింటి అమ్మాయి పెళ్లికి చేయూత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో పూసల కులం (నెత్తిన గంపతో ఊరురు తిరుగుతూ గాజులు అమ్మే) నిరుపేద కుటుంబానికి చెందిన మద్దెబోయిన నర్సవ్వ భర్త చనిపోయి 9 సంవత్సరాలుగా తన ఇద్దరు కొడుకులు, కూతురిని కూలీ పనులు చేస్కుంటూ పెంచింది. ఉన్న ఇల్లు కూడా వర్షానికి కూలిపోవడంతో అద్దె ఇంట్లో ఉంటుంది. కొడుకులు ఊరురు తిరుగుతూ గ్యాస్ రిపేర్లు చేస్తూ ఆసరాగా ఉంటున్నారు.వచ్చే నెల మార్చి 18 తేదీన కూతురు రాజేశ్వరి వివాహం నిశ్చయమైంది. ఈ విషయం ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ గారి దృష్టికి రావడంతో తక్షణం వారి కుటుంబానికి రాజేశ్వరి పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ.50 వేల నగదు, పట్టు చీర అందజేశారు.

1

నవతెలంగాణ



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం 27 ఫిబ్రవరి 2023

నూతన ఐఏఎస్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి జగదీష్‌రెడ్డి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ నూతన ఐఏఎస్ వెంకటనరసింహారెడ్డి మాతృమూర్తి ఇట్టిరెడ్డి జనాబాయి గత ఆరు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెల్సిందే. ఆదివారం మంత్రి జగదీష్ రెడ్డి, సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇట్టిరెడ్డి జనబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వారి వెంట జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి,బిఅరెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీఓ శ్రీనివాస్ వర్మ సంబంధిత తదితరులు ఉన్నారు.

పేదలపై మోయలేని భారాలు కార్పొరేట్లకు వరాలు

- సీపీఎం జిల్లా విస్తత సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య



నవ తెలంగాణ-సిద్దిపేటఅర్బన్

పాలకులు అనుసరిస్తున్న సరళీకత ఆర్థిక విధానాలను అవలంబిస్తూ పేదలపై భారాలు మోపుతూ కార్పొరేట్ల కొమ్ము కాస్తున్నారని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. సీపీఎం సిద్దిపేట జిల్లా విస్తత స్థాయి సమావేశం సిద్దిపేటలోని శివానుభవ మండపంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వీరయ్య మాట్లాడుతూ దేశంలోని సంపదను, ప్రభుత్వ రంగాన్ని మొత్తం కార్పొరేట్ శక్తులకు అప్పగించి సంపదనంతా దోచి పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయడంతో ప్రజా ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ విధానాలతో పేదలు మరింత పేదలుగా, కోటీశ్వరులు శతకోటీశ్వర్లుగా మారారని అన్నారు. ప్రైవేటీకణ విధానాలు తప్పు అని ఇటీవల అదానీ వ్యవహారం రుజువు చేసిందన్నారు. పెట్టుబడుదారులకు సబ్సిడీలు ఇచ్చి పేదలు నిత్యం వాడుకునే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మతం పేరుతో ప్రజల ఐక్యతకు విఘాతం కలిగే విధంగా ప్రజలపై దాడులు చేస్తున్నారన్నారు. మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా మత సామరస్యాన్ని కాపాడేవిధంగా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో పేదల సంక్షేమానికి, ఉపాధికి నిధులు తగ్గించిందన్నారు. ఇది అత్యంత ప్రమాదకరమైన విషయమన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. పాలకుల సరళీకత ఆర్థిక విధానాల వల్ల దేశం మొత్తం ఆర్థిక మాంధ్యంలో చిక్కుకుందన్నారు. ఆ విధానాలకు వ్యతిరేకంగా దేశ రక్షణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రాజకీయ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రజల్ని చైతన్యవంతం మతసారస్యాన్ని కాపాడాలన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు మాట్లాతూ తెలంగాణ రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదులు 30 లక్షల మంది ఉన్నారని తెలిపారు. ఐదు లక్షల డబుల్ బెడ్రూం ఇండ్లు పూర్తి చేసామని ప్రభుత్వాలు గొప్ప చెపుతున్నా అర్హులకు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. రూ.ఐదు లక్షలు ఎలాంటి షరతులు లేకుండా ఇంటి స్థలం ఉన్న వారికి మంజూరు చేయాలన్నారు. పేదలు వేసుకున్న గుడిసెలకు 58వ జీవో నెంబర్ ప్రకారం పట్టాలు రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. పారిశ్రామిక రంగంలో నిజ వేతనాలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలపై రాబోయే కాలంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి కళావతి,రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి,ఎస్ ఎల్లయ్య, గొడ్డు బర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి,చొప్పరి రవికుమార్, అమ్ముల బాల నరసయ్య, బద్దిపడిగ కష్టారెడ్డి, సనాది భాస్కర్, బండ కింది అరుణ్ కుమార్, యాదగిరి, దాసరి ప్రశాంత్, రాళ్ల బండి నాగరాజ్,మామిడాల కనకయ్య, జాలిగాపు శిరీష, అరవింద్,ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు ఎలుగోయి ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్న లిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు ఎల్గోయి ప్రభాకర్ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం యూనియన్ సంగారెడ్డి డివిజన్ సమావేశం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాజు గౌడ్, సీహెచ్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గత 8 ఏళ్లుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం వేచి చూస్తున్నారన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించిన ప్రభుత్వం సంగారెడ్డిలో మాత్రం ఇవ్వకుండా జాప్యం చేస్తోందన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ కలెక్టర్ శరత్‌కు వినతి పత్రం అందిస్తామని తెలిపారు. సంగారెడ్డి డివిజన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్. రాజు గౌడ్, సిహెచ్. రాజు, యూనియన్ నాయకులు ఎండి షౌకత్ అలీ పాండు, శరత్, యాదగిరి, బాబ్రాజ్ లక్ష్మణ్, అన్వర్ హుస్సేన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదం



నవ తెలంగాణ-నర్సాపూర్

ఆత్మరక్షణకు కరాటే ఎం తో దోహదపడుతుందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్ లో ఉమ్మడి మెదక్ జిల్లా కుంగ్ ఫూ కరాటే పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డిలు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల శరీర ధృఢత్వం. మానసిక ఉల్లాసంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. మహిళలకు కరాటేతో తమను తాము రక్షించుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబీబ్ ఖాన్ ,పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, టిఆర్ఎస్ నాయకులు పం బళ్ల బిక్షపతి, సత్యం గౌడ్, సూరారం నరసింహులు, సాగర్, రాకేష్ గౌడ్, కరాటే మాస్టర్లు స్వామి, రామ్ చందర్ ఉన్నారు.

మర్కుక్‌లో బీజేపీ సమావేశం



నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియంత పరిపాలన పాలన కొనసాగిందని బిజెపి మర్కుక్ మండలాధ్యక్షులు టి. రమేష్ గుప్తా అన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రమైన మర్కుక్ లో కార్నర్ సమావేశం నిర్వహించారు. బిజెపి పాలనలో సుస్థిర పరిపాలన కొనసాగుతుందన్నారు. అంజిరెడ్డి, ఏల్లు రాంరెడ్డి ,పేర్ల శ్రీనివాస్, ఉడుత మల్లేశం యాదవ్,విహెచ్ఎస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ,కుడిక్యాల రాములు, తదితరులున్నారు.

రోడ్ నిర్మాణం పనులు ప్రారంభంపై హర్షం



నవతెలంగాణ-తొగుట

రోడ్ నిర్మాణం పనులు ప్రారంభం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎంపీటీసీ మాష్టి సుమలత కనకయ్య అన్నారు. ఆదివారం సిద్దిపేట మండలం తడ్కపల్లి నుండి బందారు పల్లి,పెద్ద మసాన్ పల్లి,ఎల్లారెడ్డిపేట ఆర్ అండ్ బి రోడ్ వర కు పంచాయతి రాజ్ శాఖ నిధులు ద్వారా రోడ్ పనులు ప్రారంభం కావడం హర్షణీయం అన్నారు. ఎన్నో ఏళ్ళు గా ఎదురు చూస్తున్న రోడ్ నేడు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో పనులు ప్రారంభం కావడం శుభ పరిణామన్నారు. ఈ రోడ్ నిర్మా ణంతో ఆయా గ్రామాలకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నంగునూరు

పిల్లలకు మంచి అల వాట్లు నేర్పాలని సీనియర్ విశ్రాంతి ఉపాధ్యాయులు గౌ రీభట్ల నరసింహ్మస్వామి సూ చించారు. నంగునూరు జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో 1994-95 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళనం ఆదివారం నిర్వహించారు. గత స్మృతులను గుర్తు చేసుకుంటూ ఒకరి నొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఈ సమావేశానికి అప్పట్లో భోదిం చిన ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఆ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఉపాధ్యాయులు వి.జయపాల్ రెడ్డి, ఇ.రామ చంద్రారెడ్డి ఆర్. రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, పూర్వ విద్యార్థులు జి.శ్రీని వాస్, టి. మహేందర్ రెడ్డి, ఏ. మల్లేశం, ఎం. పరమేశ్వర్ రెడ్డి, పి. రాజు,ఎ. బాల్ రెడ్డి, మధుసూదన్, లక్ష్మీ నర్సు, భూపాల్ రెడ్డి, చెలికాని యాదగిరి, వేణుమాధవ్, వి.మంజుల, ఎస్ మంజుల, కవిత, వనజ పాల్గొన్నారు.

చెట్టు పైనుండి పడి మహిళ మృతి



నవతెలంగాణ వర్గల్

చింత చెట్టు పైనుంచి కింద పడి మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని నాచారం గ్రామంలో జరిగింది. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నాచారం గ్రామానికి చెందిన కైత భూలక్ష్మి(55) ఆదివారం గ్రామ శివారులోని చింత చెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు కిందనున్న రాయిపై పడడంతో తలకు బలమైన గాయమైంది. రక్తస్రావమై అక్కడిక్కడే మృతి చెందారు. మృతురాలి కుమార్తె బండ్ల భవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గౌరారం ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-మద్దూరు

యువత క్రీడల్లో రాణించాలని మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి అన్నారు. మద్దూరు మండల కేంద్రంలో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ క్రీడోత్సవాలకు ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్దూరు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ క్రీడోత్సవాలలో ప్రథమ ద్వితీయ బహుమతులు నగదు తానే ఇచ్చినట్లు ఆయన తెలిపారు క్రికెట్ క్రీడోత్సవంలో ప్రథమ స్థానంలో గెలుపొందిన రఘునాథ్ పల్లి జట్టుకు 20,000 మద్దూరు ద్వితీయ స్థానంలో నిలవడంతో పదివేలు నగదు అందించినట్లు ఆయన తెలిపారు గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్దన్ రెడ్డి చేర్యాల మున్సిపల్ కౌన్సిలర్ యాదగిరి బెక్కల్ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్ ఎంపీటీసీ బొప్పే కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

6న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి



సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రాజయ్య

నవతెలంగాణ-జిన్నారం

మార్చి నెల 6న నిర్వహించ తలపెట్టిన చలో లేబర్ కమిషనర్ హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రాజయ్య విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, యూనిఫామ్, క్యాంటీన్ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. వలస కార్మికులకు రక్షణ కల్పించాలన్నారు. జిన్నారం మండలంలోని ఖాజిపల్లి, బొల్లారం, బొంతపల్లి పారిశ్రామిక వాడల్లో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా పరిష్కరించే వారే లేకుండాపోయారని తెలిపారు. యాజమాన్యాలకు లాభాల మీద ఉన్న యావ కార్మికుల సమస్యల పరిష్కారంపై లేదని ధ్వజమెత్తారు. బొల్లారం లాంటి పారిశ్రామిక ప్రాంతంలో వెంటనే వంద పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్మికుల సమస్యల సాధన కోసం సమావేశాలు, సంతకాల సేకరణ, ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మార్చి నెల 6న నిర్వహించనున్న చలో లేబర్ కమిషనర్ హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం



నవతెలంగాణ పుల్కల్

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని బీఆర్ఎస్ పార్టీ పుల్కల్ మండల అధ్యక్షులు మాచర్ల విజయకుమార్ అన్నారు ఆదివారం పుల్కల్ మండల పరిధిలోని లాల్ సింగ్ నాయక్ తండా గ్రామానికి చెందిన మురారి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురై మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. మురారికి రూ.60 వేల చెక్కును ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో లాల్ సింగ్ నాయక్ తండ ఎంపీటీసీ సుశీల జై సింగ్ పార్టీ నాయకులు మానయ్య ముత్యం రెడ్డి నాయకులు పాల్గొన్నారు

సీతారాంపల్లి హనుమాన్ దేవాలయంలో చాలీసా యాగం



నవ తెలంగాణ -దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల పరిధిలోని మాచినపల్లి-సీతారాంపల్లిలోని అభయ ఆంజనేయ దేవస్థానంలో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంవత్సర కాలం నిర్వహించిన హనుమాన్ చాలీసా యాగం ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గిరీష్‌రెడ్డి మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు గజ్వేల్ న్యాయవాది అరవింద్ రెడ్డి గోవింద్ రెడ్డి పద్మ పాల్గొన్నారు.

28 నుంచి సైన్స్ ప్రయోగ తరగతులు

నవ తెలంగాణ-సిద్దిపేట

బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ఒకటవ, మూడవ సెమిస్టర్ సైన్స్ ప్రయోగ తరగతులు సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతాయని రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ కే భవానీ తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరానికి సిద్దిపేట, మెదక్, హుస్నాబాద్ , గజ్వేల్ సెంటర్ లలో సైన్స్ విద్యార్థులకు సైన్స్ ప్రయోగ తరగతులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు తమ కళాశాల గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని, మిగతా వివరాలకు 7 3 8 2 9 2 9 6 1 5 నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు.

చేబర్తిలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి లో చేబర్తి గ్రామ వాస్తవ్యులు డాక్టర్. కొత్త ప్రేమ్ కిషోర్ , డాక్టర్ కొత్త రచనల ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరం ఆదివారం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. సర్పంచ్ ఆశోక్, కొత్త మీరాబాయి హాస్పిటల్ యజమాన్యం కొత్త శ్యామ్ సుందర్, కొత్త నందకిషోర్, గ్రామస్తులు, తదితరులున్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ, జెడ్పీటీసీ



నవ తెలంగాణ-మద్దూరు

దూళ్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన మద్దూరు ఓ పత్రికా విలేకరి నారదాసు దర్శన్ తండ్రి నారదాసు సిద్ధి లింగం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బర్మా రాజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రేమతో రోగులకు వైద్యం అందించాలి

- రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు



నవ తెలంగాణ-మెదక్ టౌన్

ప్రేమ, ఆప్యాయతతో రోగులకు వైద్యం అందించాలని, అదే వారికి సగం ధైర్యం ఇస్తుందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి హరీశ్‌రావు అన్నారు. మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి ప్రాంగణంలో 23 కోట్ల75 లక్షల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల నూతన క్రిటికల్ కేర్ యూనిట్‌ను, రూ.కోటితో చిన్న పిల్లలకు వైద్యం అందించే ఎర్లీ డిటెక్షన్ సెంటర్‌ను శాసన సభ్యురాలు పద్మా దేవేందర్‌రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలోనే మెదక్‌లో మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.30 వేల కోట్లు ఇవ్వకపోవడం వల్ల సకాలంలో వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు అందించలేకపోయామని తెలిపారు. జూన్ వరకు రెండు దఫాలుగా అందజేస్తామని తెలిపారు. మెదక్ జిల్లాలోని తూప్రాన్, మెదక్, నర్సాపూర్, రామయంపేట్‌లో ప్రభుత్వ ఆస్పత్రులను నిరు పేదలు ఉపయోగించుకుంటున్నారని పేర్కొన్నారు. గోసముద్రం చెరువు సుందరీకరణకు రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు. 27వ వార్డు గోల్కొండ కాలనీలో బస్తీ దవఖాన ప్రారంభించారు. అనంతరం గోసముద్రం చెరువులో బోటల్ ప్రారంభించి ఎమ్మెల్యే తో కలిసి పర్యటించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, చంద్ర పాల్, చంద్ర గౌడ్, దేవేందర్ రెడ్డి, బట్టి జగపతి, మల్లికార్జున గౌడ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

చలో ఇందిరాపార్క్‌ను జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు



నవ తెలంగాణ-నర్సాపూర్

గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఈ నెల 28 ముగుస్తున్న సందర్భంగా ఇందిరాపార్క్ వద్ద ముగింపు సభ ఉంటుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు తెలిపారు. చలో ఇందిరా పార్కు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం నర్సాపూర్‌లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనలో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి 4 లేబర్ కోడ్లు గా మార్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎంతో కాలంగా కనిసవేతనం రూ.26 వేలు ఇవ్వాలని పోరాడితే నరేంద్రమోదీ ప్రభుత్వం రోజుకు 178 రూపాయలకే కనిస వేతనం నిర్ణయించడం సిగ్గుచేటన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది అత్యధికులు దళిత , గిరిజన బలహీన వర్గాలకు చెందిన పేద వర్గానికి చెందిన వారన్నారు. పాలకులు మరీనా వీరి బతుకులు మాత్రం మరల్లేదని 76 ఏండ్ల స్వాతంత్య్రంలో నిర్లక్ష్యం నిరాదరణకు గురైన వారు గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులేనని గుర్తుచేశారు. ఇందిరాపార్క్ వద్ద ముగింపు సభకు గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్మికులు మహేష్, చంద్రయ్య, పొచెయ్య, రమేష్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.


గజ్వేల్ డంపు యార్డులో చెలరేగిన మంటలు



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఉన్న డంపు యార్డులో ఆదివారం మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. చిన్నగా లేచిన మంటలు మెల్లమెల్లగా దట్టంగా అలుముకున్నాయి. దీంతో గజ్వేల్ తోట రోడ్డులో ఒక్కసారిగా అమలుకుంది. రాక పోకలకు వాహన దారులకు ఇబ్బంది పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. ఫైర్ స్టేషన్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలు ప్రయత్నం చేస్తున్నారు.


నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ-దౌల్తాబాద్

దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు ఆదివారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఇంద్ర ప్రియల్ గ్రామంలో బీజేపీ కార్యకర్త రాజిరెడ్డి సోదరుని వివాహ వేడుకలో పాల్గొన్నారు నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పోతరాజు కిషన్ ఉపాధ్యక్షుడు గడ్డమీద స్వామి, సర్వుగారి భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పచ్చిమడ్ల నరసింహులు గౌడ్‌కు చికిత్స నిమిత్తం లక్ష రూపాయల ఎల్ఓసిని ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఆదివారం అందజేశారు. నర్సింలు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన దేవస్థానాల కమిటీ చైర్మన్ కూరెళ్ళ గోవర్ధన్ రెడ్డి ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆయన ఎల్ఓసి ఇప్పించారు . కార్యక్రమంలో స్కైలాబ్ , నాగులు తదితరులున్నారు.

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-కొండపాక

ఉపాధి హామీలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఆదివారం ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు కోల సద్గుణ ను కలిశారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను, పి ఆర్ సి తదితర విషయాలను మంత్రి ఎర్రవల్లి దయాకర్ రావు, కమిషనర్ హనుమంతరావుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. గజ్వేల్ నియోజకవర్గం లోని ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి విజ్ఞప్తి చేశారు.

క్రీడలతో మానసిక ఉల్లాసానికి దోహదం



నవ తెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధి లోని అప్పాయిపల్లి గ్రామంలో ఆదివారం స్థానిక సర్పంచ్ సుగుణ యాదగిరి వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్టు అందజేయడం జరిగింది. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో యువతను ఉద్దేశించి ఆమె మా ట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోవత పడతాయని ఆమె తెలిపారు. గ్రామ, మండల, తాలూకా, జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహించే బలిబాల్ టోర్నమెంటులో పాల్గొనేందుకు మన గ్రామంలో ప్రాక్టీస్ చేసుకోవాలని ఆమె తెలిపారు. యువత విద్యతోపాటు క్రీడల్లో మంచి ప్రతిభను సాధించాలని కోరారు. ఉప సర్పంచ్ కేశబోయిన ప్రభాకర్ పాల్గొన్నారు

కేసీఆర్ క్రికెట్ కప్ మహుబతుల అందజేతకు మంత్రికి ఆహ్వానం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రచర్ల నరేష్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రంలో రాష్ట్ర స్థాయి గ్రేస్ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు. బహుమతులను మార్చి 3న అందజేయడానికి మంత్రికి ఆహ్వానం పలికారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్, యూత్ నాయకులు శ్రీను తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగదేవపూర్ స్థానిక సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో కంటి వైద్యం కోసం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రూపాయి ఖర్చు లేకుండా కంటి పరీక్షలు చేసుకోవచ్చు అని, 18 సంవత్సరాలు దాటిన వాళ్లు ఎవరైనా ఉచితంగా నిర్వహించుకోవచ్చు, వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, కళ్లద్దాలు, శాస్త్రచికిత్సలు మందులను అందజేస్తారు అన్నారు.

నెలవారి పొదుపుతో ఆర్థిక అభివృద్ధి





నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రతి నెలా పొదుపు చేసుకొనే డబ్బులతో ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చునని పురుషుల పొదుపు సంఘం మండల అధ్యక్షుడు రంగు తిరుపతి అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలంలోని గాంధీనగర్ గ్రామంలో పురుషుల పొదుపు సంఘం మహాసభ ను సంఘం అధ్యక్షులు పోలు సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా కొడముంజ రవీందర్, ఉపాధ్యక్షుడిగా సుంకే రాజు, పాలకవర్గ సభ్యులుగా పోలు వెంకటయ్య, పోలు నారాయణ, పోలు అంజయ్య కొడముంజ గంగయ్య, బొల్లంపల్లి దేవదాసు, చెంచు యాదగిరి, నేర్నాల కిషన్, మేదిని ఆంజనేయులు, నంగునూరి సంపత్ రాజ్ లను ఎన్నికయ్యారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
సోమవారం 27 ఫిబ్రవరి 2023



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-మునిపల్లి



అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కార్యకర్తలకు ఇస్తున్న సముచితస్థానాన్ని, ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొన్నింటి ప్రవీణ్ గౌడ్ పేర్కొన్నారు. అందోలు శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం ఆర్థిక శాఖ మాత్యులు హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి హరీశ్‌రావు గులాబీ కండువా కప్పి ప్రవీణ్ గౌడ్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో అందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్, జాగృతి నాయకులు బిక్షపతి,మండల యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డికి తరలిన కురుమ సంఘం నాయకులు

నవ తెలంగాణ-సదాశివపేట



సంగారెడ్డిలో దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణకు, కురుమ సంఘం భవన శంకుస్థాపనను విజయవంతం చేయడానికి సదాశిపేట మండలం నుంచి పెద్ద ఎత్తున ఆదివారం కురుమ సంఘం నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెల్టూర్ సత్యనారాయణ, పెద్ద గొల్ల ఆంజనేయులు,పెద్ద గొల్ల రామదాసు, ఆత్మకూరు సత్యం ఎంపిటిసి, జె. అనంతయ్య, మాజీ డైరెక్టర్ నాగేష్,నవీన్, గంగయ్య, ఒగ్గు శ్రీను, వెల్టూర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-సంగారెడ్డి

కొద్దిరోజులుగా అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంగారెడ్డిలో ఆదివారం దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు. పోతిరెడ్డిపల్లి చౌరస్తా గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరించి దగ్గరికి తీసుకున్నారు. పట్టణ అధ్యక్షులు కార్యదర్శి వెంకటేశం, నర్సింలు, మనోహర్ గడ్, మధుసూదన్ రెడ్డి, చక్రపాణి, నాని తదితరులు ఉన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-మెదక్ టౌన్

చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన ఘటన సుభాష్ నగర్ కాలనీలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. శనివారం సాయంత్రం కాలనీకి సమీపంలో గల ఓ వ్యవసాయ బావి వద్ద చేపలు పట్టడానికి వెళ్లిన బహదూర్ సింగ్ (55) ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయాడు. సాయంత్రం ఇంటి నుంచి వెళ్లి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టుపక్కల గాలించారు. మృతుడికి సంబంధించిన బట్టలు, చెప్పులు ఓ చోట ఉండడంతో అందులో పడి ఉంటాడని భావించారు. ఆదివారం ఉదయం నీటిలో గాలించిన దాదర్ అయినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

నూతన ఆసరా పెన్షన్ల పంపిణీ

నవతెలంగాణ-పుల్కల్

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఆదివారం సర్పంచ్ బేగరి సంగమ్మ విష్ణయ్య చేతుల మీదుగా ఇటీవల నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రూ.2 వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లను మంజూరు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఉప సర్పంచ్ వార్డు సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేరాలపై ప్రజలకు అవగాహన



నవ తెలంగాణ-చేగుంట

హెల్మెట్ లేని ప్రయాణం నేరం, మద్యం సేవించి వాహనం నడపరాదని, సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేగుంట ఎస్సై-2 పోచయ్య ప్రజలకు అవగాహన కల్పించారు. చేగుంట మండలం వడియారం గ్రామంలో శనివారం రాత్రి సైబర్ క్రైమ్, చైన్ స్నాకింగ్, సీసీ కెమెరాల పనితీరుపై ప్రజలకు, అలాగే బీహార్, ఒరిస్సా ప్రాంతాల నుంచి వచ్చి కంపెనీలలో పనిచేసే కార్మికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రాంబాబు, కానిస్టేబుల్ రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ చిత్రమాల







కొమురవెల్లి మల్లన్న ఆలయంలో భక్తుల సందడి చిత్రమాల







చెరువులు నిండడంతో రైతుల ఆనందం

నవతెలంగాణ-నిజాంపేట



నిజాంపేట మండలం బచ్చు రాజు పల్లి గ్రామంలో గత వారం రోజుల క్రితం మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా కొండపోచమ్మ సాగర్ నుంచి రామాయంపేట కెనాల్ ద్వారా వచ్చే గోదావరి జలాలను విడుదల చేశారు. బచ్చురాజుపల్లి గ్రామంలోని బోలవానికుంట అలుగు పారడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు మాట్లాడుతూ 2018లో కాళేశ్వరం కాలువ పనుల సర్వే వచ్చినప్పుడు నీళ్లు వస్తాయని హేళన చేసిన మేమే మా గ్రామానికి నీళ్లు రావడానికి చూస్తుంటే మా ఆనందానికి హద్దులే లేవన్నారు. మండుటెండాలో నీళ్లు దొరకని సమయంలో కాళేశ్వరం కాలువ ద్వారా నీళ్లను అందించడం గొప్ప విషయం అన్నారు. మెదక్ నియోజకవర్గం లోనే మొట్టమొదటిగా నిజాంపేట మండలానికి నీళ్లు అందించడం జరిగిందని. ఇచ్చిన మాటకు కట్టిబడి మండలానికి కొండపోచమ్మ సాగర్ కాలువ ద్వారా నీళ్లను అందించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కి,మంత్రి హరీష్ రావు,కు గ్రామ మండల ప్రజల తరపున వారు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ రైతులు అనిల్,నరేందర్, వినోద్ ,రాజు రాజలింగం, రామచంద్రం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దుతున్న మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థలు

నవతెలంగాణ - పటాన్ చెరు



విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఇంటిగ్రేట్ సిస్టంతో రేపటి ఉత్తమ భావి భారత పౌరులుగా ది మాస్టర్ మైండ్స్ విద్య సంస్థలు తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యకు చిరునామాగా నిలుస్తున్నాయని ది మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల చైర్మన్ రాజు సంఘాని తెలిపారు. పటాన్ చెరు మండలం భానూర్ గ్రామంలో శుక్రవారం ది మాస్టర్ మైండ్స్ స్కూల్ నూతన బ్రాంచ్ ని చైర్మన్ రాజు సంఘాని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు సంఘానికి చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరిగి స్కూల్ కు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు సంఘాని మాట్లాడుతూ విద్యార్థులకు ఎప్పటికప్పుడు నాణ్యమైన విద్యను అందిస్తూ 50 బ్రాంచీలకు పైగా ది మాస్టర్ మైండ్స్ స్కూల్స్ నడుపుతున్నట్లు పేర్కొన్నారు. క్వాలిటీ ఎడ్యుకేషన్, ఇంటిగ్రేట్ సిస్టంతో సీబీఎస్సీ, ఐసిఎస్సి, ఐజీసిఎస్సి కోర్సులను కొనసాగించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ విద్యార్థులకు చదువులో మెలుకువలు నేర్పుతూ వారికి చేయూత నిస్తున్నట్లు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చక్కటి విద్యను అందిస్తున్నామన్నారు.రోజువారీగా విద్యార్థులకు చదువు పై దృష్టి మళ్లించే విధంగా అవేర్నెస్ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. చదువుతోపాటు లైఫ్ స్కిల్స్. గ్రామర్ తో ఇంగ్లీష్ లో సీఎల్డీపి ప్రోగ్రాం చేపడతామని చెప్పారు.6 నుండి 10 వరకు విద్యార్థులకు ఐఐటి, మెడికల్ ఎంట్రన్స్ పైన ఫోకస్ పెట్టడం జరుగుతుందన్నారు. సెంట్రల్ కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు పలు సూచనలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇన్చార్జి డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతు పటాన్ చెరు పారిశ్రామిక వాడలో ప్రాంతంలో సామాన్య,మధ్యతరగతి వారే ఉంటారని వారిని దృష్టిలో ఉంచుకొని మెరుగైన విద్యను అందించటంతో పాటు విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ జగన్నాథం.సంస్థ ప్రతినిధి రామకృష్ణ. మాజీ సర్పంచ్ శాంతయ్య. ప్రధానోపాధ్యాయురాలు కల్పన యాదవ్. దీప.వివిధ బ్రాంచీల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తులకు పరామర్శ

నవతెలంగాణ-కల్హేర్



కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన పెద్ద సాయిలు ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి తనయుడు ఎంబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు మహారెడ్డి రోషన్‌రెడ్డి కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి ఆదివారం నీమ్స్ హాస్పిటల్ కి వెళ్లి సాయిలును పరామర్శించారు. ఆరోగ్య స్థితిని డాక్టర్లతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని మీ కుటుంబానికి అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు తెలిపారు. తర్వాత వారు హైదరాబాదులోని సోమాజిగూడ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సాయి రెడ్డి గారి తండ్రి బాల్ రెడ్డి అనారోగ్యం కారణంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాల్ రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన కుమారుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నర్సింహా రెడ్డి.నాయకులు శ్రీధర్ రెడ్డి.వ్యక్తిగత సహాయకులు శంకర్. లక్ష్మణ్. తదితరులు ఉన్నారు.

మల్లన్న, గాలిపోచమ్మకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం మండలం పెద్దమ్మ గూడెం గ్రామంలో నిర్వహించిన మల్లన్న జాతర, గడ్డపోతారంలో నిర్వహించిన గాలి పోచమ్మ జాతరలో ఆదివారం పటాన్చెరు నియోజకవర్గం శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మ గూడెం మల్లన్న జాతర ఉత్సవాలకు హాజరైన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి జిన్నారం వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి,నీలం సంజీవ బృందం ఘన స్వాగతం పలికారు. గజమాలతో సత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర, బీ ఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్,గడ్డపోతారం గ్రామపంచాయతీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశించాలి, ఎంపీటీసీ జనాభాయి, మాజీ సర్పంచ్ నీరుడి శ్రీనివాస్ జిన్నారం గ్రామపంచాయతీ సర్పంచ్ అంత రెడ్డి గారు లావణ్య శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ నీలం సంజీవ, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్ జిన్నారం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్ పాల్గొన్నారు.

తాలెల్మ గ్రామంలో ముదిరాజ్ సంఘం జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ మండలం తాలెల్మ గ్రామంలో ఆదివారం జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పులిమామిడి రాజు ముదిరాజ్ సంఘం జెండావిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులంతా ఐక్యంగా ఉండాలని, తమ హక్కుల సాధనకు పోరాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. నారాయణ, అందొల్ నియోజకవర్గం ముదిరాజ్ కన్వీనర్ డి బి. నాగభూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్, జిల్లా ముదిరాజ్ నాయకులు చాపల వెంకటేశం ముదిరాజ్, నాయకులు అల్లే గోపాల్, తాలెల్మ ముదిరాజ్ అధ్యక్షుడు బి. సత్యనారాయణ, నాయకులు చంద్ర శేఖర్, సుధాకర్, బి. నారాయణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పూసలపాడ్ దళితుల స్మశానవాటికను కాపాడుకుందాం

నవతెలంగాణ-మనూరు



పూసలపాడ్ దళితుల స్మశానవాటికను కాపాడుకుందామని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.గణపతి పిలుపునిచ్చారు. నాగల్‌గిద్ద మండలం పూసలపాడ్ గ్రామంలో దళితుల సమాధులను దౌర్జన్యంగా కూల్చుతున్నవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కేవీపీఎస్ నాయకులు ఆదివారం ఆ గ్రామంలోని దళితుల సమాధులను పరిశీలించారు. పూసలపాడ్‌లోని సర్వే నంబరు 44లో గల దళితుల సమాధులను కొందరు అగ్రకుల పెత్తందారులు కూల్చుతున్నారని తెలిపారు. ఆ భూమి తమదంటూ... దళితులకు స్మశానవాటికలేకుండా చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు స్పందించకుంటే తహసీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

లక్ష్మణ్ యాదవ్ త్యాగం చిరస్మరణీయం

నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుడు సిరిసిగి లక్ష్మన్ యాదవ్ త్యాగం చిరస్మరణీయమని జహీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎంజి.రాములన్న అన్నారు. ఆదివారం లక్ష్మణ్ 13వ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సాగిన మలి దశ ఉద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆత్మార్పణం చేసుకున్నారని తెలిపారు. స్వగ్రామమైన హెూతి(బి)లో లక్ష్మణ్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆయన సమాధి, గ్రామంలోని స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గెల్లి సర్పంచ్ రాజు ఏంఆర్ఎఫ్ కార్మిక నాయకులు కృష్ణయ్య, హెచ్ సంగారెడ్డి మల్లన్న వై బసవరాజ్ కుటుంబ సభ్యులు జగన్ శ్రీనివాస్ తదితరులున్నారు.



దాదిగూడెం కాంగ్రెస్ అధ్యక్షుడిగా నర్సింగరావు

నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం మండలం దాది గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వీరంగారి నర్సింగరావు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా వీరంగారి మహేష్, ప్రధాన కార్యదర్శిగా గంగు బిక్షపతి, కోశాధికారిగా యాట ప్రసాద్,కార్యదర్శులుగా గంగు శ్రీనివాస్, దాది సుధాకర్కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు, రాజు,యాదగిరి, సంజీవ,వీరంగారి సంపత్ కుమార్,దాది భాస్కర్,వడ్డేపల్లి రాము,గంగు వెంకటేష్,గువ్వ రాజు, సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిన్నారం మండలం ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్,సోలక్ పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డ, ఊట్ల ఉపసర్పంచ్ జింకల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అండూర్ పంతులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నవ తెలంగాణ -సదాశివపేట



సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో మనబిన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భవిత టాలెంట్ టెస్ట్-2023 సదాశివపేట పట్టణ, సదాశివపేట, మునిపల్లి, కొండాపూర్, మోమిన్ పేట్, మర్పల్లి మండలాలకు చెందిన సుమారు 800 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రతిభ పోటీ పరీక్షలో 62 ఉన్నత పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. అందులో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, సదాశివపేట పట్టణ పాఠ శాలలో అర్బన్ గా పరిగణించి, అర్బన్ మొదట, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు , నగదు పారితోషకం , ఐదు మండలాలను రూరల్ గా పరిగణించి రూరల్, మొదట, ద్వితీయ, తృతీయ, బహుమతులతో పాటు, నగదు పారితోషికం ఇచ్చారు. మన బిన్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది ఎం.ఏ ముఖీమ్ మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలను, గమ్యాలను చేరుకోవాలంటే పట్టుదలతో క్రమశిక్షణతో చదవాలన్నారు. కార్యక్రమంలో మన బిన్ ఫౌండేషన్ సభ్యులు మున్సిపల్ కౌన్సిలర్ ఎండీ. ఇలియాస్ షరీఫ్, ఎండీ. ఉస్మాన్, మునిపల్లి రమేష్, కొత్తగొల్ల సత్తయ్య యాదవ్, కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్. బాలరాజు, చైర్మన్ దుర్గయ్య, డైరెక్టర్ మధుకర్, రాజు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నారాయణపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

నవ తెలంగాణ-సర్నాపూర్



మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో ఆదివారం ఆ గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఇస్రాత్ ఫాతిమా అబు బాయ్ ఆధ్వర్యంలో కొంపల్లి సుచిత్రలోని ఐఆర్ఏ ఆసుపత్రి సహకారంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఆర్ఏ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ యెల్లు నిఖిల్ రెడ్డి , డాక్టర్ శృతీ లు ఈ వైద్య శిబిరంలో పాల్గొని గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు .ఈ సందర్భంగా గుండె వ్యాధులు. చర్మ కంటి వ్యాధులతో పాటు సంతాన సాఫల్యం గురించి వారు తెలియజేశారు. అంతేగాక గ్రామంలోని ప్రజలకు సాధారణ వ్యాధులను పరీక్షించారు. ఇందులో సుమారు 100 మందికి పరీక్షలు చేసి వివిధ రోగాలకు సంబంధించిన మందులను మాత్రల ను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. నారాయణపురం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఐ ఆర్ ఏ ఆసుపత్రి వైద్యులను గ్రామ సర్పంచ్ మహ్మద్ ఇశ్రాత్ ఫాతిమా అబూబాయ్ లు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహ్మద్ ఇశ్రాత్ ఫాతిమా అబూభాయ్ లతో పాటు ,ఉపసర్పంచ్ దుర్గా గౌడ్, గ్రామస్తులు పెద్దలు పోషయ ,వెంకటేష్ గౌడ్, నీరుడు యాదయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు



నవతెలంగాణ-జోగిపేట : జోగిపేట బస్టాండులో ఆదివారం సాయంత్రం ఓ మహిళ కాలిపై నుంచి ఆర్టీసీ బస్సు ముందు చక్రాలు వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. జోగిపేట ఎస్సై సామ్యా నాయక్ తెలిపిన వివరాల ప్రకారం... నారాయణఖేడ్ వైపు నుంచి జోగుపేట బస్టాండులోకి ఆర్టీసీ బస్సు వస్తుండగా అందోలు గ్రామానికి చెందిన దయ్యాల నరసమ్మ (58) అక్కడే నిలిచి ఉంది. బస్సు ముందుకు కదలడంతో ఆమె కింద పడింది. ముందు చక్రం ఆమె కాలుపై నుంచి వెళ్లింది. దీంతో వెంటనే ఆమెను జోగుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుంచి మెరుగైన వైద్య చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తునట్లు ఎస్సై తెలిపారు.

మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి



నవ తెలంగాణ- సదాశివపేట

మధ్యాహ్న భోజన పథకం కింద పాఠశాలలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మార్చి 26న సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్‌లో మూడో జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నట్లు మధ్యాహ్న భోజన పథకం జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.లక్ష్మి తెలిపారు. ఆదివారం సదాశివపేటలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై సమావేశంలో చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు రేష్మ, అనుసుజా, మల్లమ్మ, రేణుక,కళావతి స్వరూప, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీలో చేరిన కార్మికులు

నవతెలంగాణ-సదాశివపేట



కార్మికుల సంక్షేమానికి కంపెనీ యాజమాన్యాలతో పోరాడి హక్కుల సాధించేది ఏఐటీయూసీ అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ అన్నారు. ఆదివారం సదాశివపేటలోని కంపెనీలలో, వివిధ రంగాలలో పని చేస్తున్న కార్మికులు జిల్లా అధ్యక్షుడు నీరుడు సాయిలు ఆధ్వర్యంలో ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాడుతామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాజొద్దీన్, షఫీ అహ్మద్, మండల కార్యదర్శి శంకరప్ప, నాయకులు ఆర్. లక్ష్మి, బోయిని లక్ష్మి, మాధవి , రఘునాథ్, శ్రీశైలం, పాండు, శివానంద్ తదితులున్నారు.


బండి సంజయ్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

నవతెలంగాణ- చేగుంట



సైఫ్ అనే సీనియర్ విద్యార్థి వేధింపులతో ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ప్రీతికి న్యాయం జరగాలని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు భానుచందర్ అన్నారు. చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రీతి ఘటనను కొందరు రాజకీయ మత రంగు పులుముతున్నారని, ఈ ఘటనను రాజకీయంగా వాడుకుంటే ఖబర్దార్ అని చెప్పి హెచ్చరించారు. ప్రీతికి జరిగిన ఘటన లవ్ జిహాద్ అని చెప్పి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బండి సంజయ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి విషయాన్ని రాజకీయంగా మత, రంగు పులమడం బిజెపికి అలవాటు అయిపోయిందని బహుజన కుటుంబాలను అవమానిస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా అన్నారు. ప్రీతి ఆత్మహత్యా యత్నానికి సంబంధించిన కారకులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
మెదక్
సోమవారం 27 ఫిబ్రవరి 2023



ఎర్రకుంటను పరిశీలించిన ఇరిగేషన్ ఏఈ

నవతెలంగాణ-కొమురవెల్లి

అయినాపూర్ శివారులో ఉన్న ఎర్ర కుంటను ఇరిగేషన్ ఏఈ విష్ణువర్ధన్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రాత్రి ఎర్రకుంటను రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మట్టితో నింపేస్తున్నారని గ్రామానికి చెందిన మత్స్యకారులు చేసిన ఫిర్యాదు మేరకు పరిశీలించామని త్వరలోనే ఎఫ్.టి.ఎల్ పరిధిని నిర్ధారించి హద్దు రాళ్లను ఏర్పాటు చేస్తామన్నారు.





సునీతను పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్యరావు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుచినెల్లి శ్రీనివాస్ భార్య సునీత గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో సంగారెడ్డి లోని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకుని ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆదివారం హాస్పిటల్‌కు వెళ్లి సునీత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించి చికిత్స చేయాలని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమను సంప్రదించాలని సూచించారు.

మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలి

నిత్య అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ గా మల్లేష్ పటేల్ ఎంపిక



నవతెలంగాణ-పుల్కల్

నిత్య అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్‌గా పుల్కల్ మండలం పోచారం గ్రామానికి చెందిన మున్నూరు మల్లేష్ పటేల్‌ను ఆదివారం ఆ సంఘం చైర్మన్ డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ ఎన్నుకున్నారు. అనంతరం ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించి మెమెంటోను అందజేశారు ఈ సందర్భంగా మల్లేష్ పటేల్ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో తమను నిత్య అన్నదాన సత్రం చారిటబుల్ ట్రస్ట్ సిద్దిపేట జిల్లా కొమరవెల్లి లో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి మున్నూరు కాపు వారు ఆదివారం నూతన కమిటీ ఎన్నిక జరిగిందన్నారు. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా నుంచి తమను డైరెక్టర్‌గా ఎన్నుకోవడం పట్ల తమపై మరింత పని భారం పెరిగిందన్నారు మున్నూరు కాపులను ఏకతాటిపైకి తెచ్చేందుకు తాను అహర్నిశలు కృషి చేస్తానన్నారు అంతేకాకుండా అన్ని రంగాల్లో మున్నూరు కాపులు రాణించేవిధంగా కృషి చేస్తామన్నారు. గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల వారిగా సభలు సమావేశాలు నిర్వహించి తమ మున్నూరు కాపులను ఏకతాటి పైకి తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. తమపై ఎంతో నమ్మకంతో జిల్లా డైరెక్టర్‌గా ఎన్నుకోవడం పట్ల వారికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్ళు గడిచినా ఇప్పటి కీ చేనేత కార్మికులు దుర్భరమైన జీవితం గడుపుతున్నారని పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన పద్మశాలి చేనేత కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజువారీ కూలి చేస్తూ జీవనం గడుపుతున్న చేనేత కార్మికులకు ప్రభుత్వం అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని కోరారు. పద్మశాలి చేనేత కార్మికులకు బ్యాంకుల ద్వారా రుణాలు కల్పించి, వారి ఆర్థిక పురోగభివృద్ధికి ప్రభుత్వం తనవంతు తోడ్పాటు అందించాలన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో మగ్గం నేస్తున్న చేనేత కార్మికుడి విగ్రహం ఏర్పాటుకు స్థానిక మంత్రి హరీశ్ రావుతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆడెపు రామచంద్రం, సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గడ్డం రాజు, సిద్దిపేట పట్టణ అధ్యక్షులు దూస వేణు, జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నరాంబాల్ నర్సయ్య, గుల్లపెల్లి వెంకటేశం, పేర్ల భాస్కర్, గుల్లపెల్లి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెల అందజేత



నవతెలంగాణ-సిద్దిపేట

నిరుపేద కుటుంబానికి చెందిన నిఖిత వివాహనికి చందా ఉమాశంకర్-ఉమారాణిల సహకారంతో పుస్తె మట్టెలు, చీర అందజేసినట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చకిలం రవి, పీఆర్వో అయిత శంకర్, గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం, గందె శ్రీనివాస్ పాల్గొన్నారు.

బడంపెట్ రాచన్న స్వామి కల్యాణంలో పాల్గొన్న రాంచందర్



నవతెలంగాణ-కోహీర్

కోహీర్ మండల పరిధిలోని బడంపెట్ గ్రామంలో రాచన్న స్వామి కళ్యాణంలో రాంచందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జగన్, జనార్దన్ రెడ్డి ,శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు, మలికార్జున్ పాటిల్ పరమేష్, వీరారెడ్డి, అనిల్ రాథోడ్, శ్రీకాంత్, రమేష్, వంశీ, దశరత్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో ఎస్‌ఎఫ్‌ఐ విజయం దేశానికి దిక్సూచి

- ఎస్‌ఎఫ్‌ఐ విజయం పట్ల సంబరాలు

నవతెలంగాణ-సిద్దిపేట

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లో శనివారం నిర్వహించిన ఎన్నికల్లో ఎస్‌ఎఫ్‌ఐ విజయం సాధించిన సందర్భంగా జిల్లా కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్‌లు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించిన ఎన్నికల్లో ఏబీవీపీకి వ్యతిరేకంగా నిలబడి అత్యధిక మెజార్టీతో ఎస్‌ఎఫ్‌ఐ గెలుపొందిందన్నారు. ఎన్నికల్లో గెలవకూడదని ఏబీవీపీ వారు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులపై దాడి చేశారన్నారని, అయినా ఎస్‌ఎఫ్‌ఐపైనే విద్యార్థులకు భరోసా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు గోపాలస్వామి, శశిధర్, ఎల్లయ్య, భాస్కర్, రవికుమార్, శిరీష, జిల్లా సహాయ కార్యదర్శులు కర్రోల్ల నవీన్, నాచారం శేఖర్, నాయకులు రోహిత్, ఆంజనేయులు, రిషి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జోగిపేట : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఎస్‌ఎఫ్‌ఐ కూటమి ఘనవిజయం సాధించటం పట్ల ఆదివారం అందోల్ మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ రోడ్డులో ఎస్‌ఎఫ్‌ఐ అందోల్ మండల్ కమిటీ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ మతోన్మాద ఏబీవీపీ గుండాలు అరాచకం సృష్టించినా, దాడులు దౌర్జన్యాలు చేసినా విద్యార్థులు చైతన్యవంతమై ఎస్‌ఎఫ్‌ఐ కూటమికి పట్టం కట్టారన్నారు. అధ్యయనం పోరాటం నినాదాన్ని ముందుకు తీసుకుపోతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్‌ఎఫ్‌ఐ కృషి చేస్తుందన్నారు. మతోన్మాద భావాలను విద్యార్థి ప్రపంచం తిరస్కరించిందన్నారు. హెచ్‌సీయూలో ఎస్‌ఎఫ్‌ఐ విజయం విద్యార్థుల విజయమని, ఈ విజయోత్సవంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ అందోల్ మండల్ అధ్యక్షులు శైలుష్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు యాకుబ్, ప్రేమ్, మహేష్, రాహుల్ రెడ్డి, సచిన్ తదితరులు పాల్గొన్నారు.





వలస కార్మికులకు రక్షణ కల్పించాలి

- ప్రత్యేక పథకాలు తేవాలి
- మార్చి 6న ఛలో హైదరాబాద్
- ఓటీకి డబుల్ పేమెంట్ ఇవ్వాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న వలస కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య డిమాండ్ చేశారు. కార్మికులు ఏర్పాటు చేసిన సదస్సుకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో వలస కార్మికుల కోసం ప్రత్యేక పథకం తేవాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం రద్దు చేసిన వలస కార్మికుల చట్టాన్ని పునరుద్ధరించాలని కోరారు. మోడీ ప్రభుత్వం వలస కార్మిక చట్టాన్ని రద్దు చేసి ద్రోహం చేసిందని ఆరోపించారు. ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, రూం రెంటులు, తిండి సమస్య, ఇన్సూరెన్స్ సమస్యలు భయంకరంగా ఉన్నాయన్నారు. అటు పరిశ్రమ యజమానులు ఇటు పాలకులు పట్టించుకోవడం లేదని, ఫలితంగా వాళ్ళ తీవ్రమైన పేదరికంతో కాలం గడుపుతున్నారన్నారు. వలస కార్మికులు మన జాతీయ ఉత్పత్తిలో పాల్గొంటున్నారని, మన రాష్ట్రానికి, మన దేశానికి గర్వకారణమన్నారు. వాళ్లను మనుషుల్లాగా చూడాలని బానిసలుగా చూడకూడదని హితవు పలికారు. కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వారంలో ఐదు రోజుల పని, రోజుకు ఏడు గంటల డ్యూటీ ఉండాలన్నారు. అనేక పరిశ్రమ యజమానులు బోనస్‌లు ఇవ్వట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం క్యాంటీన్ సౌకర్యం కూడా ఇయ్యట్లేదన్నారు.



సెలవులు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఓటికి డబుల్ పేమెంట్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇవ్వని పరిశ్రమ యజమానులపైన లేబర్ అధికారులకు తెలియజేస్తామని హెచ్చరించారు. సమస్యలపైన మార్చి ఆరవ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దీనిలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు శ్రీధర్ రావు, సీఐటీయూ నాయకులు వెంకటేష్ గౌడ్, రాజు, మనోహర్, సత్యం, నరసింహ గౌడ్‌లు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామచంద్రాపురం : రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమాల్లో ఆదివారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, పృథ్వీరాజ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణనంద జీ మహారాజ్‌ను దర్శించుకున్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

హిమాలయాలకు చెందిన సిద్ధయోగి శ్రీ కృష్ణానంద జీ మహారాజ్‌ను చిప్పల్‌తుర్తి సద్గురుదామ ఆశ్రమం లో ఆదివారం ఎమ్మెల్యే మదన్ రెడ్డి దర్శించుకున్నారు. చిప్పల్‌తుర్తిలోని సద్గురుదామ ఆశ్రమంలో మూడు రోజుల పాటు జరుగనున్న ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు ఆదివారం ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆశ్రమానికి చేరుకుని సిద్ధయోగి శ్రీ కృష్ణానంద జీ మహారాజ్‌ను దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సాపూర్ మండల పరిధిలోని చిప్పల్‌తుర్తిలో సద్గురుదామ ఆశ్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. కబీర్‌సేన రాష్ట్ర అధ్యక్షులు చత్రునాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు బాగున్నాయని అభినందించారు. ఈ సద్గురుదామంలో హవాన్ పూజన్ బ్రహ్మ దీక్ష శ్రీరామ్ కథ సద్గురు అమృతవాణి కార్యక్రమాలలో శ్రీ కృష్ణానంద జీ మహారాజు పాల్గొని ప్రత్యేక పూజలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలకు చిప్పల్‌తుర్తి గ్రామంతో పాటు పరిసర గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ అన్న ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శామల లక్ష్మణ్ గౌడ్ ,శ్రీనివాస్, ఎంపీటీసీ సంధ్యారాణి, బీఆర్ఎస్ నాయకులు గొర్రె వెంకట్ రెడ్డి, పైడి శ్రీధర్ గుప్తా, శివకుమార్ , మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.



వై మాందాపూర్‌లో ఘనంగా బీరప్ప జాతర

- మూడు రోజులపాటు జరగనున్న ఉత్సవాలు
- నేడు బీరప్ప, కామారతి కళ్యాణం

నవతెలంగాణ- కొల్చారం

మండలంలోని వై మాందాపూర్ గ్రామంలో ఆదివారం కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగాయి. ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు జరగనున్నట్లు కురుమ సంఘం నాయకులు తెలిపారు. మొదటి రోజును పురస్కరించుకొని స్థానిక బీరప్ప ఆలయం నుంచి సాంప్రదాయ డోలు, తాళాలు వాయిస్తూ గంగకు పోవుట ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎలకుర్తి భిక్షమయ్య ఇంటి నుంచి గంగ భోనంతో గంగకు వెళ్లి లింగాలను తీసుకొచ్చి గుడిలో ప్రతిష్టాపన చేశారు. 2వ రోజు సోమవారం భోనాల ఊరేగింపు, బీరప్ప కామారతి కళ్యాణం, గొర్రెలను గావు పట్టట వంటి కార్యాక్రమాలు ఉంటాయని తెలిపారు. మూడవ రోజు ఒగ్గు కళాకారులు గ్రామంలో కాశిరామా కథ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా పోతరాజుల విన్యాసాలు, నృత్యాలు, ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలి

- పాఠ్యాంశాలను శ్రద్ధగా, లోతుగా అధ్యయనం చేయాలి
- ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వరరావు అన్నారు. ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జహీరాబాద్‌లోని శ్రామిక్ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సైన్స్ ప్రాజెక్ట్ కాంపిటీషన్స్ జరిగాయి. ఈ సందర్భంగా ఆయన న్యాయనిర్ణేతగా హాజరై మాట్లాడుతూ శాస్త్ర పరిజ్ఞానంతో పర్యావరణాన్ని కాపాడటానికీ, భూగోళాన్ని కాలుష్యం నుంచి కాపాడటానికి విద్యార్థులు కృషి చేయాలన్నారు. అందుకు శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలని, పాఠ్య పుస్తకాలను లోతుగా అధ్యయనం చేయాలని కోరారు. మరో న్యాయ నిర్ణేత ఏరోనాటికల్ సీనియర్ ఇంజనీర్ ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు ఇప్పటి నుంచే అవగాహన కలిగి ఉండాలన్నారు. "మానవాళి సురక్షిత భవిష్యత్తుకై పర్యావరణాన్ని కాపాడుదాం" అన్న అంశంపై పట్టణములోని వివిధ స్కూల్స్ నుంచి 56 సైన్సు ప్రాజెక్టులను విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించారు. ఆరు ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు , మెమెంటోలు, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వరప్రసాద్, ప్రొఫెసర్ రఘురామయ్య, శ్రామిక విజ్ఞాన్ కేంద్రం కార్యదర్శి డాక్టర్ కె.శివబాబు, మేనేజింగ్ ట్రస్టీ బి రాంచందర్, ట్రెజరర్ యస్. మహిపాల్, ట్రస్టీ డాక్టర్ ఎ. విజయలక్ష్మి, శ్రామిక్ విజ్ఞాన కేంద్రం నిర్మాణ కమిటీ సభ్యులు వెంకటేష్, వలి, చంద్రన్న, శ్వేతా, నర్సింహులు, తదితరులు ఉన్నారు.



శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి

- గంగారం గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహవిష్కరణ
- ఆవిష్కరించిన వైరాగ్య శిఖమని అవధూతగిరి మహారాజ్ శ్రీ దత్త గిరి మహారాజ్

నవతెలంగాణ- కొండాపూర్

ప్రతి ఒక్కరు శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని హిందూ సామ్రాజ్య స్థాపనకు పాటుపడాలని పేర్కొన్నారు. ఆదివారం గంగారం గ్రామంలో భారీగా డోలక్ యాత్ర నిర్వహించారు. మహిళలు యువకులు చిన్నారులు ఆటపాటలు ఆడారు. చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని శివాజీ సేన యూత్ పోలీసు రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, యువకులు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ పదహారేళ్ళ వయసులోనే కాషాయపు పతకాన్ని ఎగరవేసిన గొప్ప మహాయోధుడు శివాజీ అని కొనియాడారు. శివాజీ జీవిత కాలంలో దక్షిణ భారతదేశంలో హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన రాజ్యాలు మొగులల రాజ్యం కంటే పెద్దదని తెలిపారు. భారతదేశాన్ని బలహీన పరిచేందుకు ప్రపంచంలో చాలా దేశాలు ప్రయత్నం చేస్తున్నాయన్నారు. కానీ ఆ దేశాలలో భూకంపాలు వ్యాధులు కరువులు ఏర్పడి ఆ దేశాలే నాశనమవుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంలో ఒకటవ తరగతి నుంచి పీజీ వరకు హిందూ ధర్మం కోసం, దేశం కోసం ప్రాణాలు మహనీయుల చరిత్రను ఉంటాయన్నారు. వారి చరిత్రను చదివి మీరు కూడా శివాజీ భగత్ సింగ్‌ల మాదిరిగా తయారు కావాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయం శాశ్వతం కాదని, మనుషులే శాశ్వతమన్నారు. ప్రజలలో శాశ్వతంగా ఉండాలంటే హిందూ ధర్మాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి, బి.ఆర్.ఎస్ డీసీసీబీ చైర్మన్ పట్నం మాణిక్యం, బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ ఇన్చార్జి దేశ్‌పాండే, కాంగ్రెస్ నాయకులు తేర్పోల్ సతీష్, ఎంపీపీ మనోజ్ రెడ్డి, సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ కాంతయ్య, నరసింహ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.



మల్లన్న ఆలయంలో భక్తుల సందడి

- 6వ వారానికి భారీగా వచ్చిన భక్తులు
- మార్మోగిన ఆలయ పరిసరాలు

నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న జాతరకు ఆరవ ఆదివారం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. వరంగల్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది. శనివారం రాత్రి నుంచి భారీ సంఖ్యలో క్షేత్రానికి చేరుకున్న భక్తులు స్వామి. గంగిరేణుచెట్టు వద్ద పట్నాలు వేసి ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. గుట్టపై ఉన్న రేణుక ఎల్లమ్మకు బోనాలు చెల్లించుకున్నారు. కొంత మంది భక్తులు స్వామి దర్శనానికి సుమారు 6 గంటల సమయం పట్టిందని ఆలయ అధికారులు తెలిపారు





భక్తుల అవస్థలు అనేకం

మల్లన్నకు మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. వారికి వసతి గృహాలు సరిపడా లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోన్నారు. గంటల తరబడి బుకింగ్ కార్యలయం వద్ద వేచి చూశారు. స్వామి వారి దర్శనానికి వెళుతున్న భక్తులు క్యూలైన్లలో వృద్ధులు, వికలాంగులు, చిన్న పిల్లలు ఇబ్బంది పడ్డారు. ఆలయ అధికారులు భక్తులకు కావల్సిన ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారని పలువురు భక్తులు అసహనం వ్యక్తం చేశారు. కొంత మంది ధర్మకర్తలు వారికి సంబంధించిన వారిని వెనుక మెట్ల ద్వార దర్శనానికి పంపడంతో స్వామి వారిని దర్శించుకొని వస్తున్న భక్తులు ఎదురెదురు కావడంతో భక్తులు అవస్థలు పడ్డారు

వెండి వస్తువులు బహుకరణ

స్వామి వారికి హైదరాబాద్‌కు చెందిన భక్తుడు కాటంగౌడ్ 1 కిలో 500 గ్రాముల వెండి వస్తువులను బహుకరణగా ఆలయ ఈవో బాలాజీ, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్‌ల ఆధ్వర్యంలో అందజేశారు.

హత్య కేసులో నిందితుల అరెస్ట్

- సీఐ, ఎస్సై, సిబ్బందిని అభినందించిన డీఎస్పీ

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన తుడుం మొగులయ్య (42) హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ, ఎస్ఐలు తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తుడుము మొగులయ్యకు గత 24 సంవత్సరాల క్రితం నవపేట మండలంలోని కద్నూర్ గ్రామానికి చెందిన రాణితో వివాహమైంది. వారికి ఇద్దరు కూతుళ్లు. పెద్ద కూతురైన పవిత్ర వివాహం జరిగింది. మొగులయ్య ఉరేసుకుని చనిపోయాడని తెలపడంతో పెద్దకూతురు పవిత్రకు అనుమానం వచ్చి గ్రామ పెద్దలు సర్పంచ్, వహీద్‌కు పిలిపించి తన చిన్నమ్మ రాణిని అడగగా మొదట్లో ఉరేసుకొని చనిపోయాడని నమ్మబలికింది. వారు గట్టిగా నిలదీసి అడగ్గా గత కొంతకాలం నుంచి తనకు వరసకు మరిది అయిన తుడుం ఆనందంతో అక్రమ సంబంధం ఉన్న విషయం తెలిసి, మొగులయ్య అనేకమార్లు వేధిస్తున్నాడని, తన కూతురి వివాహంలో అయిన ఖర్చుల గురించి పదేపదే అడుగుతూ హింసిస్తున్నాడని తెలిపింది. దానితో అతన్ని అడ్డు తొలగించుకోవాలని అనుకొని ఒక పథకం ప్రకారం శుక్రవారం రాత్రి అందాజా 01:30 నుంచి 02:00 గంటల మధ్య సమయంలో రాణి, ఆమె మరిది ఆనందం, లక్ష్మమ్మలు కలిసి మొగులయ్య మెడకు ఉరివేసి చంపినామని అంగీకరించారు. ఈ మేరకు కొండాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శనివారం నిందితులు హైదరాబాద్‌కు పారిపోతుండగా, మల్కాపూర్ గ్రామ శివారులో వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. ఈ విచారణలో అక్రమ సంబంధం నేపథ్యంలో మొగులయ్య అడ్డు ఉన్నాడని అతన్ని అంతమొందించాలని పథకం వేసి చంపి వేశామని నిందితులు నేరాలన్ని ఒప్పుకున్నందున నిందితులు ముగ్గురిని కోర్టుకు తరలించామని సీఐ, ఎస్ఐలు తెలిపారు. 24 గంటల్లోనే కేసును చేదించిన సీఐ జి. సంతోష్ కుమార్, ఎస్ఐ వెంకటేశం, పోలీసు సిబ్బంది సూర్య నాయక్, శ్రీరాములు, హెంసింగ్, రామకృష్ణ, మారుతిలను డీఎస్పీ రవీంద్ర రెడ్డి అభినందించారు.



రాచన్న స్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-కోహీర్ : మండలం బడంపేట గ్రామంలో గల శ్రీ రాచన్న స్వామి దేవాలయ జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రికి ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. రాచన్న స్వామి దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అంతకు ముందు ప్రముఖులకు ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. మంత్రి వెంట ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్ రావు, జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ రమేష్ బాబు, ఉమ్మడి మెదక్ డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఎంపిడిఓ సుజాత నాయక్, ఆలయ కమి టీ చైర్మన్ రాజు స్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు యాదవ్, సీనియర్ నాయకుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర కులాన్ని ఎస్టీగా గుర్తించాలి

- వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలమల్లు

నవతెలంగాణ-సిద్దిపేట

వడ్డెర కులాన్ని ఎస్టీగా గుర్తించి వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలమల్లు డిమాండ్ చేశారు. ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన వడ్డెర సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా అధ్యక్షుడు శేఖర్‌తో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన అన్ని ప్రాజెక్టులలో పునాది తీసే వడ్డెర కులస్తులను ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో వడ్డెరలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. మొన్నటి వరకు జరిగిన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో తమ కుల ప్రస్తావన తేకపోవడమేంటని ప్రశ్నించారు. మునుగోడు ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. తమ కుల అభివృద్ధి కోసం బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించి, తమ అభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా వడ్డెర కులస్తుల సమస్యలు పరిష్కరించి తమ డిమాండ్ నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఇరగదిల్ల తిరుపతిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంటిపులి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పల్లపు అశోక్, గండికోట కుమార్, ప్రచార కార్యదర్శి ముద్దగుల చెన్నయ్య, రాష్ట్ర కార్మిక శాఖ ప్రధాన కార్యదర్శి పిట్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు కొడుదల శ్రీను, సిద్దిపేట పట్టణ అధ్యక్షులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పాలనలో ప్రగతి విప్లవం



నవ తెలంగాణ -గజ్వేల్

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతోందని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో గడ నిధుల నుంచి మంజూరైన రూ.15 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కృషి చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం , భారస మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దీన్, ఉప సర్పంచ్ చంద్రకళ వార్డు సభ్యులు అయ్యాలం, నాయకులు భిక్షపతి, నర్సింలు, భిక్షపతి, స్వామి, రాజు ,రాంచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తొగుట

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించామని బీజేపీ మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం అన్నారు.ఆదివారం మండలం లోని తుక్కపూర్ గ్రామానికి చెందిన చిక్కుడు సాయవ్వ అనారోగ్యం తో మరణించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మృతురాలు విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే మధవనేని రఘునందన్ రావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని ఆదే శించారు.ఎమ్మెల్యే ఆదేశానుసారం వారి కుటుంబా నికి రూ. 3000 ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన మురళి, చిక్కుడు కనకయ్య, చిక్కుడు తిరుపతి, చిక్కుడు రాజు, మాష్టి దుర్గయ్య, చిక్కుడు శ్రీశైలం తదితరు లు పాల్గొన్నారు.

మాతృభాష రచనలను ప్రోత్సహించాలి



నవ తెలంగాణ - సిద్దిపేట

మాతృభాష రచనలను ప్రోత్సహించి, బాల్యంలోనే నీతి కథలు అందేలా చూడడం అందరి బాధ్యత అని బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం అన్నారు. సిద్దిపేటలో జరిగిన ప్రతినెల మన బాలసాహిత్యం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాతృభాష స్పష్టంగా ఉచ్చరించినప్పుడు ఇతర భాషల పైన పట్టు సాధిస్తారని, ఎన్ని భాషలు నేర్చిన మాతృభాషలో ప్రావీణ్యం తప్పనిసరి ఉండాలని అన్నారు. బాలల కోసం నీతి కథల పుస్తకాలు ప్రతి ఒక్కరు అందివ్వాలని అన్నారు. జాతీయ సాహిత్య పరిషత్ ఎన్నవెళ్ళి రాజమౌళి, బస్వ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక కోసం పర్యటన



నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రధానమంత్రి ఆవాసన్ యోజన పథకంలో భాగంగా లబ్ధిదారుల ఎంపికలో భాగంగా ఆదివారం పట్టణం లోని మూడో వార్డులో హెచ్‌యూడీసీట బృందం పర్యటించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కమిషనర్ రవీందర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ గౌరవ రేణుక తిరుమల్ రెడ్డి, ఏఈ యాదగిరి, మహేష్, వార్డు బి ఆర్ ఎస్ అధ్యక్షుడు దబ్బేట శ్రీనివాస్, నాయకులు నిమ్మ మహేందర్ రెడ్డి, మహేష్, మల్లేశం, యాదగిరి, కనకయ్య పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవ తెలంగాణ- దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావుపూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి వరకు జరిగిన 1995- 96 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళన ఘనంగా నిర్వహించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గురుకుల పాఠశాలల కార్యదర్శి మల్లయ్య బట్టు హాజరయ్యారు. ఆర్ సి ఓ ప్రభాకర్ పూర్వ విద్యార్థులు ఎం జె పి గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు అధ్యాపకుందం తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని బీసీ కాలనీలో నూతనంగా నిర్మించబోయే 1.50 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఆదివారం మండల ప్రజా ప్రతినిధులు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంఘం వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, నంగునూరు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి , కోల రమేశ్ గౌడ్,గ్రామ సర్పంచ్ పంగ కుమార్ ,ఎంపీటీసీ ఏటి తులసి పరమేశ్వర్ గారు ,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకట్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, యువజన విభాగం నాయకులు,మిషన్ భగీరథ ఏఈ నర్సింగా రావు తదితరులు పాల్గొన్నారు.

గౌడ జన హక్కుల కోసం పోరాడుదాం



నవ తెలంగాణ-రాయపోల్

గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సరం క్యాలెండర్ రాయపోల్ మండల కేంద్రంలో మోకు దెబ్బ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు అహ్మదీ పూర్ రాజు గౌడ్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ గౌడ కులస్తులను ఐక్యమత్యం చేసి హక్కుల కోసం పోరాడుతుందన్నారు. గౌడ జనులందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి బుచ్చన్నగారి కిషన్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సింగీతం నర్సాగౌడ్, మెదక్ జిల్లా అధ్యక్షులు యాద గౌడ్, జిల్లా నాయకులు రామచంద్ర గౌడ్, వెంకట్ గౌడ్, ముత్యాల గౌడ్, బాల్రాజ్ గౌడ్, నారాయణ గౌడ్, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాణే పరిశ్రమలో నక్షత్రం గుర్తుకు ఓటు వేసి సీఐటీయూను గెలిపించండి

- రాణే బ్రేక్ లైనింగ్ యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్



నవ తెలంగాణ-గజ్వేల్

రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమలో కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో నక్షత్రం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సీ ఐ టీ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాణే బ్రేక్ లైనింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జె మల్లికార్జున్ పిలుపునిచ్చారు. ఆదివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో గల రాణే బ్రేక్ లైనింగ్ వర్కర్స్ యూనియన్సీ ఐ టీ యూ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం గజ్వేల్ పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాలు, మెరుగైన వేతన ఒప్పందం సీ ఐ టీ యూ తోటే సాధ్యమన్నారు. మార్చి 2న జరుగు ఎన్నికల్లో నక్షత్రం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కరోనా ఆర్థిక సంక్షోభంలో రాణే పరిశ్రమలో మంచి వేతన ఒప్పందం చేయడం జరిగిందన్నారు. బీఎంఎస్ అధికారంలో ఉన్న ఇతర పరిశ్రమల్లో వేతన ఒప్పందాన్ని చేయలేదని యజమాన్యాలతో కలిసిపోయారన్నారు. రాణే పరిశ్రమలో కూడా కార్మికులపై కక్ష పెంచుకొని అనేకమంది కార్మికులను కులం పేరుతోనే బెదిరింపులకు పాల్పడుతూ, కార్మికులపై కేసులు పెట్టిన చరిత్ర ఉన్నదన్నారు. యజమాన్యాల కొమ్ముకాస్తూ కార్మిక ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారని అన్నారు. బీఎంఎస్ అధికారంలో ఉన్న సమయంలో కార్మికులను బలవంతంగా వీఆర్ఎస్ పెట్టించి కార్మికులను ఇంటికి పంపించారన్నారు. రాణే పరిశ్రమలోని మహిళలందరిని పర్మినెంట్ చేసిన చరిత్ర సిఐటియు కే ఉన్నదన్నారు. మన సాంకేతిక యుగంలో యజమాన్యాలు ఆధునిక టెక్నాలజీ వాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తి చేస్తూ పని భారం వేస్తూ లాభాలు గడుస్తున్నాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దుచేసి కోడ్స్ తేవడం జరిగిందన్నారు. అనేక పరిశ్రమల్లో 12 గంటల పని చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కనీస వేతనాలను వెంటనే సవరించాలని పెండింగ్ ఉన్న ఐదు జీవోలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ టీ యూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ,రానే పరిశ్రమ యూనియన్ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షపతి ,ప్రధాన కార్యదర్శి వెణుగోపాల్ బండ్ల స్వామి, చంద్రశేఖర్ రెడ్డి ,ఆర్ నర్సింలు ,కుతుబుద్దీన్, రంగారెడ్డి మల్లయ్య, వెంకట్రావు ,కృష్ణ, శివయ్య ,రవికుమార్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

స్వరాజ్య పాదయాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలి



నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

మార్చి 15న హైదరాబాద్‌లో జరగనున్న బీసీ, ఎస్సీ, ఎస్టీల స్వరాజ్య పాదయాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని దళిత్ శక్తి ప్రోగ్రామ్ జిల్లా ఉపాధ్యక్షులు సదన్ మహారాజ్ కోరారు. ఆదివారం హుస్నాబాద్ మండలంలోని జిల్లెల్లగడ్డ, పోతారం, కె. బి. కాలనీ, నాగారం, మహమ్మదాపూర్, మడద, ఆరెపల్లి, పొట్లపల్లి, పందిళ్ళ, కుచనపల్లి మీదుగా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత శక్తి ప్రోగ్రాం జిల్లా ఉపాధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 93 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు తమ స్వంత రాజ్యాన్ని నిర్మించుకుని తమ జీవితాలు మార్చుకోవాలన్నారు. ప్రజలను చైతన్య పరిచేందుకు దళిత్ శక్తి ప్రోగ్రామ్ అధినాయకుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ పది వేల కిలో మీటర్ల పాదయాత్ర చేపట్టారన్నారు. స్వరాజ్య పాదయాత్ర బహిరంగ సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ యువకులు, ఉద్యోగులు, ప్రజాస్వామ్య వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో హుస్నాబాద్ మండల అధ్యక్షులు భిక్షు, ఉపాధ్యక్షులు ఎల్లన్న, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, అక్కన్నపేట మండల అధ్యక్షులు సతీష్ చిగురుమామిడి మండల నాయకులు బెజ్జంకి రవీందర్, మాతంగి అభినయ్, నాయకులు తిరుపతి, రజినీకాంత్,రాకేష్, శ్రావణ్, ప్రణీత్, సోను, అనిల్, ప్రసాద్, అశోక్, వెంకటేష్, వెంకట్, పరశురాం, నీలేష్, అరవింద్, లోహిత్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌కు రూ.2 వేలు ఠాణాకియ్యాలే!

- రహస్యంగా సమావేశమైన గాగీల్లపూర్ ఇసుక అక్రమ రవాణదారులు
- ఠాణా సిబ్బంది సహకారం కోసం మంతనాలు
- ధరలు పెంచి సొమ్ముచేసుకోవడానికి సిండికేట్

నవతెలంగాణ-బెజ్జంకి

'మనకు అడ్డు ఎవ్వరూ లేరు. ఠాణా సిబ్బంది చూసీచూడనట్టు వదిలేసేలా ట్రాక్టర్‌కు రూ.2 వేలు మాముళ్ల రూపంలో మర్యాదపూర్వకంగా అందజేస్తే చాలు. ఇష్టారీతిన ఇసుకను తరలించుకోవచ్చు. మనమందరం ఏకధాటిగా ఉంటే మనకు ఏ అధికారి ఎదురేలేదు' అని రహస్యంగా సమావేశమై ఇసుక అక్రమ రవాణదారులు చర్చించుకోవడం మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామంలో ఆదివారం చర్చనీయాంశమైంది. ఇసుక అవసరాలను ఆసరాగా చేసుకుని మండల ఠాణా సిబ్బంది సహాయసహకారాలతో ధరలు పెంచుతూ పలువురు ప్రభుత్వ అభివృద్ధి పనుల గుత్తేదారులను,ప్రజలను అందినకాడికి సొమ్ముచేసుకోవడానికి గాగీల్లపూర్ గ్రామ ఇసుక అక్రమ మాఫీయదారులు సిండికేట్ గా మారి సమాయత్తమవుతున్నారని వినికిడి. అవసరాలకనుగణంగా ఇసుకను తరలించడానికి మంత్రి, సీపీ అదేశాలు ఇచ్చారని పోలీస్ అధికారులను మచ్చికచేసుకోవడమే ప్రధానమని.. మిగత అధికారులతో పెద్దగా ఒరిగేదేమి ఉండదనే బావనతో ఇసుక అక్రమ రవాణదారులు సంభాషణలు జరుపుకోవడం రెవెన్యూ అధికారుల విధులకు దర్పణం పడుతుంది. ఇసుక అక్రమ రవాణకు జిల్లాధికారులందరూ సహకారించడానికి దారులున్నాయని రవాణదారులు వాపోవడం విశేషం. ఠాణా సిబ్బందిపై ఇసుక రవాణదారులు సంభాషణలను సంబంధిత పైఅధికారులు పరిగణలోకి తీసుకుని ఏ విధంగా స్పందిస్తారో?లేదో? వేచి చూడాలి.

ఠాణాలో రెండు ఇసుక ట్రాక్టర్లు

ఇటీవల అనుమతులేకుండా రాత్రిసమయంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీస్ అధికారులు పట్టుకుని స్థానిక పోలస్ స్టేషన్ కు తరలించారు. ఠాణాధికారి దీర్ఘకాలిక సెలవుల్లో వేళ్లడంతో వాహనాలపై చట్టపరమైన చర్యలు చేపట్టడంలో జాప్యం జరుగుతోంది.అధికారులంటే కనీస గౌరవం లేకుండా ఇష్టారీతిన సంభాషణలు చేస్తున్న పట్టుబడిన ఇసుక అక్రమ రవాణదారుల వాహనాలపై అధికారులు ఎలాంటి చర్యలు చేపడుతారో చూడాల్సిందే.

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం



నవతెలంగాణ-చేర్యాల

చికిత్స చేయించుకోలేని ఆర్థికంగా లేని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం వంటిదని ముస్త్యాల గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ముస్త్యాల గ్రామానికి చెందిన కడమంచి బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యానికి గురి కాగా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోవడంతో జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ.27 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం సర్పంచ్ ఆమెకు అందజేశారు.అనంతరం ఎల్లారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్,ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు.ఆపదలో ఉన్న తనను సీఎం సహాయనిధి ద్వారా ఆదుకున్న సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే యాదగిరి రెడ్డికి బుచ్చమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు. ఉప సర్పంచ్ మీసా రవితేజ,బీఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సాతెల్లి జగన్,యూత్ మండల అధ్యక్షుడు ఆకుల రాజేష్ గౌడ్,ఉప్పరి కనకయ్య, బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్ పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం



నవతెలంగాణ-మద్దూరు

పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని గాగిల్లాపూర్ మర్మముల గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని మర్మముల గ్రామానికి చెందిన దొబ్బుల శారద అనారోగ్యానికి గురి కావడంతో ఆసుపత్రిలో ఖర్చయిన బిల్లులు రూ.39 వేల సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇచ్చినట్లు తెలిపారు. శారదకు ఆపరేషన్ ఖర్చులకోసం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సహకారంతో రూ.3 లక్షల ఎల్‌ఓసీని అందించినట్లు తెలిపారు. అదేవిధంగా గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన సుర్ణ కనకయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆస్పత్రిలో వైద్యం కోసం ఖర్చు అయిన బిల్లులు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవడంతో రూ.30 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి , బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెవిటి మహేష్, నాయకులు పుప్పాల బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాయిపల్లిలో ఘనంగా నాభి శిల బొడ్రాయి మహోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల తిమ్మాయిపల్లి గ్రామంలో నాభిశిల బొడ్రాయి మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు పెద్దమ్మ , మల్లన్న ఆలయాల వద్ద గ్రామ సర్పంచ్, కుల సంఘాల నాయకులు గ్రామ ప్రజల సమక్షంలో గణపతి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామం అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మకు డబ్బు చప్పులతో ఘనంగా బోనాలు సమర్పించారు. అనంతరం మల్లన్న గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ,ఎలా లత కృష్ణ,బొడ్రాయి కమిటీ సభ్యులు మాట్లాడుతూ నాలుగు రోజులపాటు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా మొదటి రోజు గణపతి పూజ, గ్రామదేవత పోచమ్మకు బోనాలు రెండవ రోజు పూజా కార్యక్రమాలు ఆడపడుచులు బొడ్రాయికి నీళ్ల పోయడం, మూడవ రోజు బొడ్రాయి ,ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ, ఆంజనేయ నవగ్రహ ప్రతిష్ఠ, మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ,పాలకవర్గం, బొడ్రాయి కమిటీ సభ్యులు, కుల సంఘాల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి



నవ తెలంగాణ-రాయపోల్

భారతదేశంలో ఉన్న ప్రతి కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా. జెర్రిపోతుల పరశురామ్, అంబేద్కర్ సంఘం నాయకులు గజ్వేల్ రామచంద్రం అన్నారు. కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలనే డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ ఆదివారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముదిరించాలని గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రజా పోరు రథయాత్ర ఫిబ్రవరి 1న విశాఖపట్నం అంబేద్కర్ భవన్ నుంచి ప్రారంభమై 26వ రోజు దుబ్బాక నియోజకవర్గం చేరుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1921లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు సగటు మనిషి వ్యక్తి కోణంలో నుండి ఆర్థిక కోణాన్ని దృష్టిలో ఉంచుకొని రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం మరియు భారత బ్యాంకింగ్ చరిత్ర పుస్తకం రాసి హిల్టన్ యంగ్ కమిషన్ రాయల్, రాయల్ కమిషన్,బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1935 న ఆర్బిఐ ఏర్పడింది.అప్పుడు అంబేద్కర్ లేకుంటే ఆర్బిఐ లేదు.అందుకే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించి ఆయన ఈ దేశానికి చేసిన త్యాగం భవిష్యత్ తరాలకు తెలియజేసేలా చూడాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే శాసనసభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ ఈ యొక్క న్యాయమైన .డిమాండ్ సాధనకు మేం కట్టుబడి ఉన్నామని కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని అంశాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబాటి బాలేష్ గౌడ్, భాను ప్రసాద్ రావు, అరికే కృష్ణ, హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యువకులకు క్రికెట్ బ్యాట్ల పంపిణీ



నవతెలంగాణ-తొగుట

క్రీడలలో నైపుణ్యం పెంపొందించేందుకు యువతకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని బీజేవైఎం సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు, బాస్కెట్ బాల్ జిల్లా అధ్యక్షుడు భూరెడ్డి గారి విభీషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కాన్గల్ గ్రామంలో యువకులకు క్రికెట్ బ్యాట్లు, బాల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు యువకుల కు ఆట వస్తువులు,క్రికెట్ బ్యాట్స్, బాల్స్ అందజేశామని అన్నారు.గ్రామీణ స్థాయి క్రీడాకారులు తమ ఆటలో నైపుణ్యతను పెంపొందించుకొని గ్రామస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయి క్రీడల కు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడా రంగం లోనే కాకుండా చదువులో మంచి నైపుణ్యతను పెంపొందించుకొవాలని కోరారు.క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత స్థాయికి ఎదగాల ని ఆయన సూచించారు.ప్రస్తుతం యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకోవాలని అన్నారు.మండల ఉపాధ్యక్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకతీతంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకు లు తమ వంతు కృషిగా ముందుకు రావాలని అన్నారు.యువతను క్రీడారంగంలో ప్రోత్సహించే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యకమంలో ఎల్లారెడ్డిపేట ఉపసర్పంచ్ ప్రవీణ్ రెడ్డి,బీజేవైఎం మండలం అధ్యక్షులు కళ్యాణ్ దాస్, క్రీడాకారులు స్వామి,కిట్టు యాదవ్,కిషన్,బాల్ రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలం లోని వంగరామయ్యపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయితీ భవనానికి గ్రామ సర్పంచ్ వంగ విజయలక్ష్మి, ఎమ్మెల్యే సతీష్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీకి రూ 20 లక్షల రూపాయల నిధులు కేటాయించినట్లు తెలిపారు. పల్లెల అభివృద్ధితో తెలంగాణ రాష్ట్ర దేశంలో మొదటి స్థానంలో ఉందన్నారు. మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికి మంచినీటిని అందిస్తున్నామని అన్నారు. పల్లెలు పచ్చదనంతో ఉండేందుకు హరితహారం, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మిషన్ కాకతీయ ద్వారా చెరువులలో పూడిక తీత, నూతనంగా ఏర్పడిన గ్రామాలకు గ్రామ పంచాయితీ భవనాలను మంజూరు, రైతు వేదికలు, స్మశాన వాటికలను నిర్మాణాలు చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగ విజయలక్ష్మి వెంకట్రామ్‌రెడ్డి, ఎంపీపీ మానస, మార్కెట్ చైర్మన్ రజిని తిరుపతిరెడ్డి, రమేష్ నాయక్, భూక్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయండి



నవతెలంగాణ-మర్కుక్

రెండో కంచిగా పిలువబడే వరదరాజ పూర్ గ్రామంలోని వరదరాజుల స్వామి ఆలయ శిథిలావస్థ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎంఓ కార్యాలయ అధికారి భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వర్దరాజ్ పూర్ గ్రామంలో అత్యంత ప్రసిద్ధి కలిగిన పురాతన దేవాలయం వరదరాజ స్వామి దేవాలయం. కాకతీయుల కాలంలో నిర్మించిన దేవాలయం శిథిలావస్థకు చేరుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పురాతన దేవాలయలా సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నందున. అందులో భాగంగానే ముఖ్యమంత్రి వ్యవసాయ క్షేత్రానికి అత్యంత సమీపంలో గల వరదరాజ స్వామి ఆలయాన్ని సంరక్షణ చర్యలు తీసుకోవాలని గతంలోనే 10 కోట్లు మంజురు చేశారు. సిఎం ఆదేశాల మేరకు సిఎంఓ కార్యాలయ అధికారి భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ తో కలిసి ఆలయ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ముందుగా ఆలయంలో తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆలయం మొత్తం కలియ తిరిగారు. ఈ సందర్భంగా సీఎంఓ కార్యాలయ అధికారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గర్భగుడి లోపల విగ్రహల చుట్టు పక్కల సరిపడినంత స్థలం ఉండేలా చుసుకోవాలన్నారు. గర్భగుడి పైన నిర్మించే గోపురం పైకి ఎక్కి చుశారు. శిథిలావస్థ చేరుకున్న రాళ్లను తొలగించాలని. గర్భగుడి గోపురం ఎత్తు ముందు ధ్వజస్తంభం కంటే ఎత్తు ఎక్కువ ఉండేలా అమర్చాలన్నారు. పనులు నత్తనడకన సాగుతున్నందున అసహనం వ్యక్తం చేశారు. అలయ నిర్మాణ ఏజెన్సీ అధికారి దాస రవిందర్, అర్కిటెక్చర్ అనంద్ సాయు, ఆర్ డబ్ల్యూ అధికారులు మ్యాప్ ను చూపీస్తు గుడిలో జరిగే పనుల గుర్చి వివరించారు. గర్భగుడి బయట చుట్టూ ఉన్న మండపం పూర్తి స్థాయిలో శిథిలం అయినందున తొలగించాలన్నారు. కాని ప్రహరి గోడ మాత్రం మరమ్మతులు చెయ్యాలని. అలయ నిర్మాణ ఏజెన్సీ అధికారి దాస రవీందర్ ను నిర్ణీత గడువు లోపల అత్యంత నాణ్యమైన పద్దతిలో అలయ వాస్తులో ఎటువంటి దోషాలు రాకుండా త్వరగా వేగంగా పూర్తి కావాలన్నారు. అర్కిటెక్చర్ అనంద్ సాయు ఈ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తు త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామంలో 2 కోట్ల 50లక్షల తో నిర్మిస్తున్న ఆర్చ్ కమాన్, హనుమాన్ దేవాలయం, పెద్దమ్మ దేవాలయం పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామ పొలిమేరల్లో రోడ్డుపై ఆర్చ్ కమాన్ న్ను నిర్మించే ప్రాంతాన్ని పరిశీలించారు. కమాన్ లోపల పెద్ద పెద్ద వాహనాలు సైతం వెళ్ళేలా నిర్మించాలని సూచించారు. అలాగే హనుమాన్ దేవాలయం, పెద్దమ్మ దేవాలయం కుడా త్వరగా పూర్తి చేయ్యాలని నిర్మాణ ఏజెన్సీ శిల్ప కళ బాలసుబ్రహ్మణ్యంకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ ఆర్డీవో విజేందర్ రెడ్డి, ఆర్ అండ్ డబ్ల్యూ ఎస్ఈ బసంత్ నాయక్, ఈఈ సుదర్శన్ రెడ్డి, డీఈ బాల ప్రసాద్, గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, తహశీల్దారు భాగ్యరేఖ,ఆర్ఐ హరిశ్, నర్సింలు తదితరులున్నారు.

రేబర్తిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2001 - 2002 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు రేబర్తి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.





బిల్లుల కోసమే ఇంకుడు గుంతలు

- కలెక్షన్ మరిచిన నిర్వాకులు
- మురికి కాలువ పక్కనే మధ్యాహ్నం భోజనం

నవ తెలంగాణ - దౌల్తాబాద్

ఇంకుడు గుంతలను నిర్మాణం చేసి భూగర్భ జలాలు కాపాడవలసిన అవసరం ఎంతగానో ఉందని ఉద్దేశంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో ముందుగా వృధా పోతున్న నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను కాపాడుతామని ప్రభుత్వ సంకల్పం మెండుగా ఉన్నప్పటికీ నిర్వాహకుల నిర్లక్ష్యం మూలంగా నీరుగారిపోతుంది. మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ జి సి నిధుల ద్వారా ఇనుకుడు గుంతలను సంవత్సరం కాలం కిందట నిర్మాణం చేయడం జరిగింది. ఇంకుడు గుంతలోనికి నీరు పోయే మార్గాన్ని ఏర్పాటు చేయకపోవడం మూలంగా విద్యార్థులు ప్రతిరోజు ఆ మురికి కాలువలు తొక్కుకుంటూ తరగతి గదిలోనికి వెళ్లే దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఉచితంగా మధ్యాహ్నం భోజనాన్ని అందిస్తున్న విషయం మనందరికీ తెలిసిందే మధ్యాహ్నం పూట ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివే 280 విద్యార్థులు ప్రతిరోజు మురికి కాలువలు నుండే తరగతి గదిలోకి వెళ్లే పరిస్థితి ఏర్పడింది. నిర్వాహకుల నిర్లక్ష్యం మూలంగా విద్యార్థులకు శాపంగా మారింది. ఇప్పటికైనా ఉన్నంత అధికారుల స్పందించి పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న ఇనుకుడి గుంతలను పనులు పూర్తి చేసి భూగర్భ జలాలను కాపాడడంతోపాటు విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.